# ఆమని ఆగమనం

వాలి హిరణ్మయీదేవి

''ఏం గుర్తుకురాదు నా కనులముందు నువ్వు ఉండగా
అస్సలేం తోచదునాకు, ఓ నిముషం కూడ నిన్ను చూడక, నీలో ఉంది నా ప్రాణం-
అది నీకు తెలుసునా..
ఉన్నా నేను నీకోసం...'' పాడుకొంటోంది ఇందిర.

''అది నాకు తెలుసులే'' అంటూ వచ్చాడు అరవింద్ తనూ శృతి కల్పుతూ.

''ఊ దేవిగారేంటి మాంఛి ఉత్సాహంగా కనబడుతున్నారు?''

''మిమ్మల్ని కట్టుకున్నాక 'నిరుత్సాహం' అన్న పదమే నా జీవితం నుండి తొలగిపోయింది. అవునా!'' అంది ఇందిర, అతనికి కాఫీ అందిస్తూ.

''అవుననుకో- కానీ ఈరోజు మరీ హుషారుగా కన్పిస్తుంటేనూ..''

''ఎందుకంటే- మొన్న మన సౌజన్య మా అమ్మావాళ్ళింటికి వెళ్ళింది కదా- మా బంధువులమ్మాయి పెళ్ళికి. అక్కడో అబ్బాయి దీన్ని చూసి చాలా ఇష్టపడ్డాడుట. ఎన్నో సంబంధాలు మూడేళ్ళుగా చూస్తున్నా అబ్బాయికి నచ్చక కుదరడంలేదట. సౌజీనే చేసుకుంటానని అంటున్నాడట. తన తల్లితండ్రుల్ని తీసుకొని వస్తాడుట- అబ్బాయి పేరు రవితేజట.''

''వారెవా. పిల్లను చూసీ చూడగానే మనసు పారేసుకొన్నాడా- పాపం అమాయకుడు.''

''అదేంకాదు- వాళ్ళ కజిన్ ఒకప్పుడు దీని క్లాస్మేటే. దీని గుణగణాలవీ తెలుసుకొని మరీ నచ్చిందని చెప్పాడుట.''

''ఆ అబ్బాయెవరో డెఫినెట్‌గా అదృష్టవంతుడు. అందుకే నా తల్లిని మెచ్చాడు'' నవ్వుతూ, తృప్తిగా అన్నాడు అరవింద్.

''కానీ.. ఆ అబ్బాయివాళ్ళేం అడుగుతారో- బాగా కలిగినవాళ్ళు- పైగా పెళ్ళి కాగానే దీన్ని అమెరికా తీసుకెళ్ళిపోతాడట- అందుకే...''

''చూడు ఇందిరా! ఈకాలంలో దూరాలన్నీ తరిగిపోతున్నాయి. అమ్మాయి భవిష్యత్తు బావుండటం కోరుకోవాలి. నేనూ ఆ అబ్బాయి వివరాలని సేకరిస్తాను. అమెరికాలో ఉన్న మా మావయ్య కొడుక్కి ఓ ఫోన్ కొడితే చాలు- మొత్తం వివరాలు- క్షుణ్ణంగా తెలుస్తాయి.''

''కానీ..''

''నేనున్నాగా- నువ్వేం భయపడకు. ఇంతకీ వాళ్ళెప్పుడొస్తారుట.''

''ఎల్లుండి దశమి మంచిదని అప్పుడు వస్తారుట.''

''అయితే మా నాన్నగారికి ఫోన్ చేస్తాను. సౌజన్యని- చైతన్యని పంపించమని- ఎలాగూ వాళ్ళ హాలిడేస్ కంప్లీటవొస్తున్నాయ్ కదా'' అంటూ ఫోన్ దగ్గరికి నడిచాడు అరవింద్.

పని ముగించుకొని, బెడ్‌రూమ్‌లో మంచంమీద కూర్చొని సన్నజాజుల్ని మాలకట్టసాగింది ఇందిర.

స్నానం ముగించి లాల్చీ పైజమా వేసుకొని, ఆమె వెనుకగా చేరి తన చేతులతో చుట్టేశాడు.

''అబ్బ- వదలండి- పూలు నలిగిపోతున్నాయ్. పిల్లలు లేకుంటే ఎంత బోర్‌గా ఉందోకదండి'' అంది ఇందిర, సుతారంగా అతడి చేతులను విడిపించుకొంటూ.

''నాకేమాత్రంలేదు. ప్రతీక్షణం నీతో గడపాలనే ఉంటుంది కాబట్టి'' అన్నాడు ఆమె మెడవంపు నుండి కిందకుజారి కనీ కన్పించనట్లున్న ఎద చీలికనే చూస్తూ. ఆ చూపుల్లో తొణికిసలాడుతున్న కోరికను పసిగట్టి ''ఎంత పిల్లలు లేకుంటే మాత్రం రోజూనా'' అంది నవ్వుతూ.

''ఏం పిల్లలు లేకుంటే ప్రతీపూటా అన్నం తినటం లేదా'' అన్నాడామె అల్లిన మాలను జడలో అమరుస్తూ.

''అబ్బా- ఈ పూలకెంత మంచి వాసననిచ్చాడు ఆ భగవంతుడు- ఈ పూలూ నీ శరీరపు సుగంధం మైమరిపింపజేస్తాయ్'' అంటూ ఆమెను దగ్గరికి తీసుకొని హృదయానికి హత్తుకొన్నాడు- పూలచెండు స్పర్శించినట్లే. అతని పెదవులు ఆమె నుదుటిని సుతారంగా అద్ది, గులాబీ మొగ్గవంటి నోటిదగ్గర ఆగిపోయి, గులాబీరేకుల్లాంటి పెదవుల మీద గాఢముద్ర వేసాయి. ఆ చుంబనంలో ఆమె పెదవులు తడిసిముద్దయి, శరీరంలో కోరిక రాజుకొంది.

ఆమె రెండు చేతులూ సాచి, అతడి తలని ప్రియమారా, తన గుండెలకేసి హత్తుకొంది. ఆ చర్యలో ప్రస్ఫుటమవుతున్న ఆమె అంగీకారం తెలిసిన అతనిక ఆస్యం చేయక, ఆమెను మంచంమీదకు చేర్చాడు. ఆ తర్వాత గాలి వారిమధ్య చొరబడటానికి విశ్వప్రయత్నం చేసి విఫలమయింది. మనసు, తనువూ అనురాగంతో మమేకమయిన క్షణాలవి. తృప్తితో వెలుగుతున్న ఆమె కళ్ళమీద లలేతగా చుంబించాడతను. అతడి నుదుటను మెరిసే స్వేదబిందువులను తనకొంగుతో సుతారంగా అద్దింది ఇందిర.

ఆ మరుసటిరోజే పిల్లలు రావడంతో మళ్ళీ కొత్తసందడి చోటుచేసుకొందా ఇంట్లో.

• • •

''ఏవండీ వాళ్ళిక- ఓ గంటలో వచ్చేస్తారు. నాకేంటో కాలూ చేయీ ఆడటంలేదు'' అంది ఇందిర ఫ్లవర్‌వాజ్‌లో తాజా పూలనమరుస్తూ.

''ఏ టెన్షన్లూ పెట్టుకోకు. అన్నీ సవ్యంగా జరుగుతాయి'' అన్నాడామె భుజాన్ని నొక్కుతూ. ఆ స్పర్శ ఆమెకెంతో ధైర్యాన్ని కల్గించింది. ఆ తర్వాత అరగంటకల్లా రవితేజా, అతని తల్లిదండ్రులు, మేనమామ, అతని భార్య వచ్చారు. పరిచయాలయ్యాయి.

''ఈవిడ నా భార్య ఇందిర'' అంటూ వంటింట్లోంచి వచ్చిన ఇందిరను పరిచయం చేశాడు అరవింద్.

''నమస్తే'' అంటూ వారివైపు తిరిగిన ఇందిర, రవితేజ తల్లిని చూస్తూనే కొయ్యబారిపోయింది. ఆశ్చర్యం, ఆనందం, భయం ఒక్కసారిగా కలిగాయ్.

''ఏయ్ ఇందూ! ఎన్నాళ్ళకి కాదు కాదు ఎన్నేళ్ళకు చూశాను'' అంటూ ఆశ్చర్యంగా అరవింద్‌వంక చూసింది. ఇందిర కాస్త ఇబ్బందిగా చూసింది.

''ఐతే మా అబ్బాయి ఇష్టపడింది మీ అమ్మాయ్ నేనా? పొందిగ్గా, బాపూ బొమ్మలా ఉంది'' అంది శ్యామల, ఆమె ఇబ్బందిని గ్రహించి.

ఆ మాటలతో కాస్త తేటపడింది ఇందిర మనసు. వారికింతలో చైతన్య స్వీట్స్, బిస్కట్స్ తెచ్చాడు. అవి తింటూ కబుర్లలో పడ్డారు.

''నువ్వు అమ్మాయ్‌తో అలా గార్డెన్‌లోకి వెళ్ళి మాట్లాడు'' అన్నాడు రవితేజ మేనమామ.

సౌజన్య కంగారుగా అరవింద్‌వంక చూసింది.

''నువ్ పెంచిన ప్రతీ మొక్కని పరిచయం చెయ్'' అన్నాడు నవ్వుతూ అరవింద్.

సౌజన్యని అనుసరించి వెళ్ళాడు రవితేజ.

వెడుతున్న వారివంక చూస్తూ ''మా మేనల్లుడి సెలక్షన్ సూపర్బ్'' అన్నారు మేనమామ- అతని భార్యను. కిచెన్‌లో ఉన్న ఇందిర దగ్గరకు వచ్చింది శ్యామల. కాస్త బెదురుగా తన వంకే చూస్తున్న ఇందిరలో ''నేను రేపొస్తాను- ఫ్రీగా మాట్లాడుకొందాం'' అనేసి వెళ్ళింది శ్యామల. ఇక ఆ రాత్రంతా నిద్రకు దూరమైంది ఇందిర.

• • •

సౌజన్య-చైతన్య, అరవింద్‌లు కాలేజికి వెళ్ళిన, గంటకల్లా శ్యామల వచ్చింది. టిఫిన్లూ, కాఫీలూ అయ్యాయ్.

''మనం కాలేజీ వదిలి ఇరవయ్యారేళ్ళు అయినా, నువ్వింకా అప్పటి ఇందిరలానే ఉన్నావ్- నాలా డబుల్ కాలేదు. అందుకే నిన్ను చూస్తే జలెసీగా ఉంటి ఇందూ. నీలాంటి అందం ఆడవాళ్ళలోనే అరుదు'' అంది శ్యామల మెచ్చుకోలుగా.

''అందంకన్నా ఆడదానికి కావల్సింది అదృష్టం శ్యామూ. అది కాస్త ఆలస్యంగా దొరికింది''

''అదెలా?''

''నా దురదృష్టం నీకు తెల్సిందే- దాని వెనుక దాగున్న అదృష్టంవల్లే నేనీనాడు ఇలా ఉన్నాను'' అంటూ ఆమెకి సగం మాత్రమే తెలిసిన గతం తాలూకు మిగిలిన భాగాన్ని ఆమె కళ్ళముందుంచింది.

• • •

''మీరిలా రోజూ తాగి రావడం ఏమీ బాగోలేదు. దీనివల్ల ఇల్లూ-ఒళ్ళూ గుల్ల కావడం తప్ప ఇంకేముంది? పిల్లలు చూస్తే ఎదుగుతున్నారు. తూలిపోతున్న గిరిని పట్టుకొంటూ అంది ఇందిర.

''ఛీ- రోజూ ఒకటే టేపా! విని విని విసుగొస్తోంది. నాకు తాగడాన్కి మీ అయ్యగ్గాని, అన్నగాని, నువ్వుగానీ డబ్బాలీయడంలేదు- ఇంకోసారి ఇలా వాగితే- ఇక ఇంటిమొహం చూడను'' అన్నాడతను తూలిపోతూ.

''మీకష్టార్జితం కాబట్టి దానివిలువ ఇంకా మీకే బాగా తెలిసివుండాలి కదా. కట్టుకున్న పెళ్ళానికి, కన్న పిల్లలకీ కాకుండా ఆ తాగుడికే ఖర్చు చేస్తే ఎలా?''

''వేరుపెట్టుకొంటావా? బైటకెళ్ళిపొమ్మంటావా?'' అరిచాడు గిరి. నల్గురూ వింటే పరువుతక్కువ అనుకునే ఫీలయ్యే మధ్యతరగతి స్త్రీ ఇందిర. అందుకే ఇక పొడిగించకుండా ''అన్నం పెట్టాను- రండి'' అంది ముక్తసరిగా.

''ఛీ- ఎప్పుడూ గోంగూర- ఆవకాయ- ఛీ..'

''అవైనా మనదొడ్లో పెంచాను కాబట్టి కంచంలోకి వచ్చాయ్. లేకుంటే చారు మెతుకులే గతి.''

''ఆ మొక్కలు పీకి పడేస్తే దరిద్రం వదుల్తుంది.''

'నీ బుర్రలో ఆ తాగుడనే కలుపుమొక్కని పీకెయ్, అప్పుడు వదుల్తుంది అసలు దరిద్రం' మనసులో అనుకొంది ఇందిర.

''ఛ- గడ్డిలా ఉంది వంట.''



''ఏమీ లేకుంటే అలాగే ఉంటుంది'' అంది ఇందిర.

''ఏం నువ్ సంపాదించినదంతా ఎవడికిస్తున్నావ్?''

ఒళ్ళు మండింది ఇందిరకు.

''మీరు ఇంటద్దె ఒక్కటే కడుతున్నారు. ఈమాత్రం తిండికి, పిల్లల బట్టలకు, ఫీజులకు నేను తెచ్చింది ఖర్చు అయిపోతోంది కదా. అవి చాలకనే, కాళ్ళు పీకుతున్నా ఇంట్లో మిషన్ కుట్టేది- కళ్ళు పీకుతున్నా ఎంబ్రాయిడరీ చేసి సంపాదిస్తున్నది.''

''ఆహా తెగకష్టపడి సంపాదిస్తున్నావ్- అసలు ఆ పిల్లల్ని ఆ స్కూల్లో ఎందుకు చేర్చాం చావ్- ఫీజులకే బోలెడవుతోంటే.''

'కనీసం వాళ్ళ భవిష్యత్తన్నా బాగుండాలని' మనసులోనే అనుకొంది.

''ఈ తిండి కుక్కలు గూడా తినవు'' అంటూ అన్నం ఉన్న కంచంలోనే చేయి కడుక్కొన్నాడు గిరి.


ఉసూరుమంది. ఉన్నదేదో పిల్లలకింత పెట్టి- తన కడుపు మాడ్చుకొని అతనికి దాచిన అన్నం అది. ఏడుస్తూనే వంటిల్లు సర్దుకొని వచ్చింది.

గిరికి ఎప్పుడూ పెళ్ళాం కావాలి- అదీనూ ఆమె శరీరం మాత్రమే- మనసుతో పనిలేదు.

అతని తాగుడు వాసన గిట్టక ఆమె దగ్గరికి రాకుంటే, దానికి రకరకాల కథలల్లుతాడు. ఎవరితో పడితే వారితో 'రంకు' అంటగడతాడు. ఆ నోటికంపు భరించలేక ఒళ్ళప్పగించడమే ఉత్తమమనుకొంటుంది.

ఇందిర రాగానే కౌగిలించుకొన్నాడు. 'ఊపిరాగిపోయినా' బాగుండుననుకొంది.

ఆమె పెదవులనందుకొని గట్టిగా కొరికాడు. యాసిడ్ పోసినట్లు భగ్గుమన్నాయవి. 'భగవంతుడా- ఇదా నేను కోరుకొన్న దాంపత్య జీవితం' మనస్సు రోదిస్తున్నది- అదేమీ పట్టని గిరి ఆవేశంతో



## ఎత్తయిన జలపాతం

ప్రపంచంలో అత్యంత ఎత్తయిన జలపాతం ఏంజల్‌ఫాల్స్. అది వెనెజులాలో వుంది. అది 900 మీటర్ల ఎత్తునుంచి క్రిందకి జారుతుంది. అంటే దాదాపు ఒక కిలోమీటరు ఎత్తునుంచన్న మాట!

## సూపర్ వ్యవస్థ

మన శరీరంలో ఏ భాగంలోని సమాచారాన్నయినా మెదడుకి చేరవేసే నరాల వ్యవస్థ వుంది. న్యూరోన్స్ ఈ పనులను అత్యంత సమర్థవంతంగా, వేగంగా చేస్తాయి. నరాల సంకేతాలను సెకండ్‌కి మూడువందల అడుగుల వేగంతో మెదడుకి పంపిస్తాయి.

## ఎముకలతో అలంకరణ

పోర్చుగల్‌లోని ఈవోరాలో సెయింట్ ఫ్రాన్సిస్ మోనాస్టెరీ చర్చి వుంది. దాని స్తంభాలమీద, గోడలమీద మనిషి అస్థికలు, బొమికలతో పొదగబడి అలంకరించబడి వున్నాయి.


## హెచ్చుతగ్గులు

ఈఫిల్ టవర్ ఎత్తు మామూలుగా 984 అడుగులు. కానీ దాని ఎత్తు లోహ నిర్మితమైనది కావడంవల్ల ఉష్ణోగ్రత పెరగడం, తగ్గడంవల్ల మారుతూ వుంటుంది. దాని ఎత్తు ఆరంగుళాల దాకా పెరగడం తరగడం చేస్తుంది.

## బలమైన కాళ్ళు

ఉష్ట్రపక్షి (నిప్పుకోడి) కాళ్ళు చాలా బలంగా వుంటాయి. ఆస్ట్రేలియాలో కొంతమంది ఉష్ట్రపక్షులమీద సవారీ కూడా చేస్తారు. దాని కాళ్ళు ఎంత బలంగా వుంటాయంటే సరిగ్గా ఒక్క తన్ను తన్నితే మనిషి చనిపోతాడు.

- రాపేటి




రెచ్చిపోతున్నాడు. అతడి మోటు ప్రవర్తనకి ఒళ్ళంతా మంటలు చెలరేగాయి. తనపని కాగానే ఎండిపోయిన కొబ్బరిమట్టను విసిరేసినట్లు మంచంమీద నుండి ఒక్కతోపు తోశాడు.

తాగిన మోతాదుని బట్టి రాక్షసుడిలా విజృంభించడం- ఆమె శరీరాన్ని పిండేయడం అలవాటయిన గిరికి, భార్య దాంపత్యసుఖం అనుభవిస్తున్నదా అన్న ఆలోచన ఏమాత్రం రాదు. ఆమె మనసు తెల్సుకోవాలన్న ఊహ రానేరాదు. 'భగవంతుడా- కోటి కలలతో వచ్చిన నాకీ నరకాన్ని ఎందుకు చూపిస్తున్నావ్- శృంగారం గురించి అంత గొప్పగా రాస్తారే- ఒక్కనాడయినా అది అనుభవంలోకి రాలేదు పెళ్ళై పదేళ్ళయినా. ఎందుకిలాంటి రాత రాసావ్ తండ్రీ-' అనుకొంది భారంగా, కన్నీరు మున్నీరవుతూ.

• • •

''అమ్మా! నాకు ఇరవై రూపాయలొచ్చాయ్'' అంటూ ఉత్సాహంగా సౌజన్య ఆ డబ్బుని తల్లి చేతికందించింది.

''నేను పదిహేను రూపాయలు గెల్చుకొన్నానమ్మా'' అంతకంటే ఉత్సాహంగా చెప్పాడు చైతన్య.

''ఎక్కడివిరా'' ఆశ్చర్యపోతూ అడిగింది ఇందిర.

''మా అరవింద్‌సార్- మా క్లాసులయిపోగానే క్విజ్ పోటీలు పెడతారు. ఫస్ట్ సెకండ్ వచ్చినవాళ్ళకి డబ్బులుగానీ, మాకు పనికొచ్చే కంపాస్‌బాక్స్‌లో, పెన్సేవో ఒకటి గిఫ్ట్‌గా ఇస్తారు. మా ఇద్దరికీ ఫస్ట్-సెకండ్ వచ్చినందుకు డబ్బులిచ్చారు'' కళ్ళు తిప్పుతూ చెప్పాడు చైతన్య.

''అరవింద్ సారంటే?''

''మనింటి ఎదురుగా- పైగదిలో ఈమధ్యే చేరారు- చూడమ్మా ఆయనే'' చెప్పింది సౌజన్య.

''తలొంచుకొని- తనేంటో- తన పనేంటో అన్నట్లుంటాడు- చాలా బుద్ధిమంతుడు'' అంటూ పక్కింటి బామ్మగారు మెచ్చుకొనే ఆ వ్యక్తే వీళ్ళ సారన్నమాట.

''అలాగా'' మౌనం వహించింది. తమ పేదరికం చూసి డబ్బులిచ్చాడా? ఆ ఆలోచన ఆమె మనసుని నులిపెట్టింది.

పిల్లలు పడుకొన్నాక, మెల్లగా వెళ్ళింది ఇందిర. బిడియంగానే తలుపు తట్టింది.

తలుపు తెరిచిన అరవింద్, ''మీరా. ఈవేళలో.. ఆశ్చర్యపోతూ అడిగాడు. ఆమె మౌనంగా ముప్పైఐదు రూపాయలు అతనికి అందించింది.

''ఏంటివి? ఎందుకు?!'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అదే- నేనూ అడుగుతున్నా- మా పిల్లలకి ... వ్వాల్సి వచ్చిందని.''

''ఓ- సౌజన్యా, చైతన్యా మీ పిల్లలా? ... వజ్రాలే. వాళ్ళనలా తీర్చిదిద్దుతున్నందుకు ... అభినందించకుండా ఉండలేకపోతున్నాను.''

ఒక్కక్షణంపాటు ఏం మాట్లాడాలో తోచలేదు ... రకు. ఆ పొగడ్తలు ఆమె మనసునంతగా ... న్నాయి. ఇలాంటి ఒక్క చిన్న పొగడ్త భర్త ... ఏనాడూ వినలేదుమరి.

''కానీ- మా పిల్లలకెందుకీ డబ్బు దానం చే... తెల్సుకోవచ్చా'' లేని కఠినత్వాన్ని తెచ్చిపెట్టుకొం... అడిగింది.

''అయ్యయ్యో- మీరలా అపార్థం చేసుకొన్నారా? సారీ! పిల్లలను ప్రోత్సహించడానికని, నా అలవాటు కొద్దీ ఇచ్చానంతే'' అన్నాడతను కంగారుగా.

ఆ మాటల్లోని సిన్సియారిటీకి ఆమెకిక ఏం మాట్లాడాలో మళ్ళీ తోచలేదు.

''కూర్చోండి'' కుర్చీని ముందుకు జరుపుతూ అన్నాడు.

''పర్లేదు- ఈ డబ్బు వాపస్ తీసుకొంటే నేవెళ్ళిపోతాను'' అంది ఇందిర గబగబా.

''చూడండి.. నేను తెలీక మీ మనసుని హర్ట్ చేస్తే క్షమించండి. నా చిన్నతనంలో- మా మావయ్య మా వీధిలోని పిల్లల్ని కూర్చోబెట్టుకుని రకరకాల క్విజ్‌పోటీలు పెట్టి, చిన్న చిన్న బహుమతులనిచ్చి ప్రోత్సహించేవాడు. ఫస్ట్‌రాంక్ వచ్చినవాళ్ళకి పదీ- ఇరవై రూపాయల్నీ, జేబులో ఉన్నదాన్నిబట్టి ఇస్తూండేవాడు. మా మావయ్య రాకకోసం నేనేకాదు- మావీధి పిల్లలమంతా ఎదురుచూసేవాళ్ళం. ఏ పనులున్నా మానుకొనేవాళ్ళం. మావయ్య వస్తే సందడే సందడి. నేనూ పెద్దయ్యాక మావయ్యలాగే ప్రవర్తించాలని అనుకొనేవాడిని. అందుకే నేనెక్కడ పనిచేసినా ఇలా చేస్తూ వస్తున్నాను. మీ పిల్లలే అందరిలోకీ చక్కటి సమాధానాలిచ్చారు. అందుకని నేను గిఫ్ట్‌గా ఇచ్చిందది. దయచేసి రిజెక్ట్ చేయకండి'' అన్నాడతను చేతులు జోడిస్తూ.

దాంతో ఇందిర, ఆ డబ్బుల్తో ఇంటికి తిరిగొచ్చేసింది. అతన్ని అపార్థం చేసుకొన్నందుకు తనమీద, తన లేమి మీద అసహ్యం కల్గింది. దగ్గరివాళ్ళతో మాట్లాడినట్లు అతను చెప్పిన విధానం, అతని మాటలు ఆమెకి పదే పదే గుర్తుకు రాసాగాయి.

• • •

మరుసటిరోజు కళ్ళాపి జల్లుతూ ఎదురింటివైపు అప్రయత్నంగా చూసింది. అరవింద్ బాల్కనీలో పచార్లు చేస్తూ ఏదో చదువుకొంటున్నాడు. ఆమె తన వంక చూడటం అతడు గమనించలేదుగానీ, అప్పుడే లోపలి నుండి వస్తున్న గిరి చూశాడు. అంతే ఎక్కడ్లేని కోపం ముంచుకొచ్చింది. ''ఏంటా చూపు- వాడంత బావున్నాడా?'' అడిగాడు కటువుగా.

ఒక్కసారిగా బిత్తరపోయింది ఇందిర. ఆ మాటలత

డెక్కడ విన్నాడోనని కంగారుగా, మళ్ళీ అటువైపు చూసింది. అతడక్కడ లేకపోవడం గమనించి తేలిగ్గా ఊపిరి తీసుకొంది. తనంటున్నా లెక్కచేయకుండా మళ్ళీ భార్య అటు చూడడం మరింత కోపాన్ని తెప్పించింది. అంతే నోటి నుండి బూతులు ధారాళంగా దొర్లించాడు.

"వీధిలో నిలబడి ఏమ్మాటలవి" అంటూ లోపలికి వచ్చేసింది ఇందిర.

"మరి నువ్ పొద్దుటే వీధికెక్కి చేస్తున్నదేంటే లం.. ఎప్పొపొద్దు వాడితో పడుకొన్నావ్- వాడిగదిలోంచి నువ్ రావడం చూశామని ప్రక్కింటాయన చెబ్తే నమ్మలేదు- ఎన్నాళ్ళుగా సాగుతోందే?"

వినలేక చెవులు మూసుకొంది ఇందిర. గిరికి అనుమానం మెండు. ఎవర్నీ లోపలికి రానీయడు. తను బాత్‌రూమ్‌లోనే పని చేస్తున్నా చెకింగ్‌కి అప్పుడప్పుడు వచ్చి, లోపలిదాకా చూపులు సారిస్తుంటాడు. ఎప్పుడన్నా అరుదుగా సినిమాకి తీసికెడతాడు. సినిమా చూస్తుంటే "ఏం అంత తన్మయత్వంగా చూస్తున్నావ్? ఆ హీరో అంత నచ్చాడా?" అంటాడు. రొమాంటిక్ సీన్లొస్తే- పట్టిపట్టి, తన భావాల్ని చూడడానికి అన్నట్టు తన ముఖంలోకి చూస్తుంటాడు. ఆ చూపులకి ఒంటిమీద గొంగళి పురుగులు పాకినట్లే ఫీలవుతుంది ఇందిర. సాధ్యమైనంత వరకు సినిమాలే మానుకొంటుంది. మళ్ళీ రమ్మన్నప్పుడు రాకపోయినా పెడార్థాలు తీస్తాడు. అందుకే అతడు 'కా' అంటే కా. 'కీ' అంటే కీ అన్నట్లన్నింటికి నోర్మూసుకొని పడి ఉంటుంది.

"భరించేవాడిని భర్త అంటారు. వాడేం చేస్తున్నా నీ ఇంత అవమానాల్ని భరిస్తావంటుంది తన కొలీగ్. గిరి గురించామెకి క్షుణ్ణంగా తెల్సు కాబట్టి.

"పిల్లలకి తండ్రి లేని జీవితాన్ని ఇయ్యకూడదని" ఇందిర జవాబు.

పెళ్ళయ్యాక ఓ ఆర్నెల్లు సవ్యంగా ఉన్నాడేమో- ఆ తర్వాత నుండి ఇదే నరకం. ఒక్కోసారి అతడనే మాటలకి చావాలనిపించేది. మరీ మోతాదు మించినపుడు అతడి తల మీద ఏ బండరాయో పడేసి చంపాలనే అనిపించేది. ఎంత గొడవ పెట్టుకొన్నా, రాత్రయ్యేసరికి పక్క వేసేవాడు. అతడు వాటేసుకొని పడుకొంటే ఆ చేతులు భల్లూకాన్ని గుర్తుచేసేవి. అతడి నుండి వచ్చే దుర్వాసన భరించలేక తల తిప్పుకొంటే దానికీ తప్పు పట్టేవాడు. వాటిని భరించలేక, ఒళ్ళప్పగించేది.

ఇందిర గురించి ఒక్కో విషయం ఆనోటా-ఈనోటా తెల్సిన అరవింద్ మనసులో ఆమెపట్ల జాలి, సానుభూతి ఏర్పడి- అది క్రమంగా ప్రేమగా మారితే 'ఛ.. ఆమె పరాయిస్త్రీ' అని మనసుకి ఎప్పటికప్పుడు నచ్చచెప్పుకొనేవాడు.

ఒకరోజు పొద్దుటే పూటుగా తాగి ఫాక్టరీకి వెళ్ళాడు గిరి. మత్తులో మిషన్‌ని సరిగ్గా ఆపరేట్ చేయక, ప్రమాదానికి లోనయ్యాడు. హాస్పిటల్‌కి తీసుకువెళ్తుండగానే, దార్లో ప్రాణాలు వదిలాడు.

తాగి చచ్చాడు కాబట్టి యాజమాన్యం ఎలాంటి బాధ్యత వహించదని చెప్పేసారు. అరవింద్ పూనుకొని, కాంపన్సేషన్ పొందేలా చేశాడు. అంతేగాదు ఆమెకి అక్కడ క్లర్క్ పోస్ట్ వచ్చేలా చేశాడు. ఈ ప్రయత్నాలలో అతని రాకపోకలు పెరిగి- ఇద్దరి మధ్యా స్నేహం పెరిగింది.

"అమ్మా! అరవిందంకుల్ పాఠాలెంత బాగా చెబుతారు. అలాంటి నాన్న ఉంటే ఎంత బాగుండునని పిల్లలు అన్నప్పుడు అదామెకి తప్పుగా తోచలేదు. ఆమెకి తెలుసు వారు తండ్రి నుండి లభ్యంకాని ప్రేమానురాగాలు అరవింద్ నుండే పొందుతున్నారని.

ఇరుగు పొరుగువాళ్ళ గుసగుసలు, సూటిపోటి మాటలు తట్టుకోలేక మనసు దిటవు చేసుకొని, అరవింద్‌ని ఇంటికి రావొద్దని చెప్పేసింది.

"ఇందిరా! మీరు పెళ్ళై ఏపాటి సుఖాల్ని అనుభవించారో నాకు తెలుసు. మీకేం వయసు మించిపోలేదు. పోనీ ఏ నలభయ్యో-యాభయ్యో ఉంటే అనుకోవచ్చు. ముప్ఫైరెండేళ్ళ వయసుకే జీవితంని మోడు చేసుకోకూడదు. మనసుని- శరీరాన్ని బలవంతంగా అణిచి ఉంచడం అనర్థదాయకం" అంటూ పిల్లల్ని కూడా సంప్రదించి, ఇందిరని రిజిష్టర్ మారేజ్ చేసుకొన్నాడు- ఎవర్నీ లెక్కచేయకుండా. ఆ తర్వాత అరవింద్‌కి లెక్చరర్‌గా హైద్రాబాద్‌లో పోస్టరాగానే, ఆ ఊరిని వదిలేసి, హైద్రాబాద్‌లో కొత్త జీవితాన్ని మొదలుపెట్టారు. ఆ విధంగా ఆమని అరుదెంచింది ఇందిర జీవితంలోకి.

● ● ●

"శ్యామలా! ఇదీ జరిగింది. నేను పిల్లలకోసం తప్ప ఏవో శారీరక సుఖాల్ని ఆశించి అరవింద్‌ని పెళ్ళాడలేదు. నేను ఆపరేషన్ చేయించుకొన్న సంగతి తెల్సినా అతడు నన్ను పెళ్ళాడాడు. నా పిల్లల్నే సొంత పిల్లలిగా చూసుకొంటున్నాడు- ఈ కారణంగా..."


"ఇందూ! గతంగతః నాకు నీ గురించీ, గిరి గురించి తెలీదా చెప్పు. ధైర్యంగా ముందడుగు వేసినందుకు నిన్ను అభినందిస్తున్నాను. సౌజన్య మా అబ్బాయికి ఎంతో నచ్చింది. కాబట్టి ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకొందామో ఆలోచించండి." అంది శ్యామల ఆత్మీయంగా.

ఆనందంతో కన్నీళ్ళు తిరిగాయి ఇందిరకు.

"ఆడదానికి ఆడదే శత్రువు కారాదని నిరూపించావ్ శ్యామూ.. ఉండు ఈ శుభవార్తని వెంటనే అరవింద్‌కి చెబుతా" అంటూ ఫోన్ దగ్గరికి నడిచింది ఇందిర. ఆమె మనసు ఎంతో తేలిగ్గా ఉంది. 'ఆశాశంలో ఆశలహరి విల్లు'పాట సందర్భానుసారంగా వస్తోంది రేడియోలోంచి.

★

## ఓ మినీ ఇంటర్వ్యూ విత్ తరుణ్



తరుణ్! ఈమధ్య మీరు మరీ రెమ్యూనరేషన్ పెంచేశారట. ప్రొడ్యూసర్ ఇష్టం లేకుంటే, రెమ్యూనరేషన్ ఎక్కువ అడిగేసి తప్పించుకొంటున్నారట?

★ అదేం లేదు. నా కాన్సన్‌ట్రేషన్ అంతా నటనపై. ఆ గొడవలన్నీ మా మమ్మీ, డాడీ చూసుకుంటారు.

ఎలాంటి సినిమాలు చెయ్యాలనుకుంటున్నారు?

★ కేవలం యూత్‌కి సంబంధించినవే. 'చిరుజల్లు'లో స్టంట్ చేసి, ప్రేక్షకులచేత 'చీ' అనిపించుకున్నాను. అందుకే ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్, యూత్‌ఫుల్ పిక్చర్స్ చెయ్యాలనుకుంటున్నాను.

అంకుల్, చిరుజల్లు ఫ్లాపుల తర్వాత మీకేం అనిపించింది?

★ ఒళ్ళు దగ్గరపెట్టుకుని చేయాలని. కేవలం స్క్రిప్ట్ కారణంగానే ఆ రెండూ ఫ్లాపులయ్యాయని.

తమిళ్‌లో అవకాశాలు వస్తున్నాయట?

★ అవును. తెలుగుకంటే తమిళ్‌లోనే ఆఫర్స్ ఎక్కువున్నాయి. బట్ నేను తెలుగుకే ప్రిఫరెన్స్ ఇస్తాను.

ఇవండీ, టీనేజీ కుర్రాడు తరుణ్ మనకి చెప్పిన సంగతులు.

- ప్రియ

